జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 22-5-2025 పేజీలు : 6

# నేడు హిందూ ఏక్తాయాత్ర

గత 12 ఏళ్లుగా హనుమంతి జయంతి రోజున ఏక్తా యాత్ర కొనసాగింపు
రాజకీయాలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న యాత్ర
పెహల్గాం అనంతరం పరిణామాల నేపథ్యంలో హిందుత్వవాదుల్లో పెరిగిన జోష్...
ఈసారి కనీవినీ ఎరగని రీతిలో ఏక్తా యాత్రకు 50 వేల మంది వస్తారని అంచనా
హిందూ సంస్కృతి, సంప్రాదాయాలు ఉట్టిపడేలా... సంఘటిత శక్తిని చాటేలా ఏక్తా యాత్ర
హిందూ ఏక్తా యాత్ర"లో పాల్గొననున్న సామాజిక సమరసత కన్వీనర్ అప్పాల ప్రసాద్



కరీంనగర్ బ్యూరో, మే 21, (ప్రజాజ్యోతి): నేడు పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందూ సంఘటిత శక్తిని చాటడమే లక్ష్యంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు కరీంనగర్ లో నిర్వహిస్తున్న "హిందూ ఏక్తా యాత్ర"పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పెహల్గాం ఘటన నేపథ్యంలో దేశ ప్రజలంతా సంఘటితమై ఉగ్రవాద నిర్మూలనకు ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

మిగతా 2లో...

## కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లుగా
# పార్టీ కోసం పని చేస్తున్నా

- యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు
- ప్రజా ప్రతినిధి గా నిండు నూరేళ్ళ పోరాటమే నా ధ్యేయం
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

6 లో..



# కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ

నేడు ప్రధాని మోదీ చేతులమీదుగా వర్చువల్ ప్రారంభం
ప్రత్యేక అతిథిగా పాల్గొననున్న
కేంద్ర మంత్రి బండి సంజయ్

4 లో..



**కరీంనగర్ బ్యూరో, మే 21,(ప్రజాజ్యోతి)**
దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ నేడు 103 రైల్వే స్టేషన్లను వర్చువల్ మాధ్యమంలో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ కూడా నూతన రూపంతో ప్రజలకు అందుబాటులోకి రానుంది.

## ప్రత్యేక అధికారుల పాలనలో
# పక్కదారి పట్టిన ప్రజాధనం..

కార్యదర్శి కుటుంబ సభ్యుల పేరుతో చెక్కుల జారీ
4 చెక్కులతో రూ.1.89 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపణ
నిధుల గోల్ మాల్ పై చట్టరీత్యా విచారణ జరపాలి : ఆర్.టి.ఐ కార్యకర్త జవ్వాజి అనిల్

5 లో..

ఇల్లందకుంట, మే21( ప్రజాజ్యోతి): పంచాయతీల నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరవైంది. సర్పంచుల పదవీ కాలం పూర్తి కావడంతో కార్యదర్శులు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం పని చేయవలసిన ప్రభుత్వ అధికారులు పనిచేయకుండానే పనిచేసినట్లుగా గ్రామపంచాయతీ నిధులను కాజేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామపంచాయతీ నిధుల వినియోగం లో గోల్ మాల్ జరిగినట్లు ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్ ఆరోపించారు..



# నేడు హిందూ ఏక్తాయాత్ర

**గత 12 ఏళ్లుగా హనుమంతి జయంతి రోజున ఏక్తా యాత్ర కొనసాగింపు**

**రాజకీయాలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న యాత్ర**

**పెహల్గాం అనంతరం పరిణామాల నేపథ్యంలో హిందుత్వవాదుల్లో పెరిగిన జోష్...**

**ఈసారి కనీవినీ ఎరగని రీతిలో ఏక్తా యాత్రకు 50 వేల మంది వస్తారని అంచనా**

**హిందూ సంస్కృతి, సంప్రాదాయాలు ఉట్టిపడేలా... సంఘటిత శక్తిని చాటేలా ఏక్తా యాత్ర**

**హిందూ ఏక్తా యాత్ర"లో పాల్గొననున్న సామాజిక సమరసత కన్వీనర్ అప్పాల ప్రసాద్**

**కరీంనగర్ బ్యూరో, మే 21, (ప్రజాజ్యోతి):** నేడు పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందూ సంఘటిత శక్తిని చాటడమే లక్ష్యంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు కరీంనగర్ లో నిర్వహిస్తున్న "హిందూ ఏక్తా యాత్ర"పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పెహల్గాం ఘటన నేపథ్యంలో దేశ ప్రజలంతా సంఘటితమై ఉగ్రవాద నిర్మూలనకు ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా హిందువుల్లో ఐక్యతా భావం నెలకొంది. ఈ నేపథ్యంలో నేడు నిర్వహించే 'హిందూ ఏక్తా యాత్ర'కు వేలాదిగా జనం తరలివచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. 'హిందూ ఏక్తా యాత్ర' 22న సాయంత్రం 4 గంటలకు వైశ్యాభవన్ నుండి మొదలై రాత్రి పొద్దుపోయేదాకా కరీంనగర్ సిటీలోని ముఖ్య కూడళ్ల మీదుగా సాగుతూ తిరిగి వైశ్యా భవన్ వద్ద ముగియనుంది. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి పొద్దుపోయేదాకా ఆయా కూడళ్ల మీదుగా ప్రజలకు అభివాదం చేస్తూ హిందుత్వ వాదుల్లో జోష్ నింపనుంది. వివిధ సాంస్కృతిక, కళారూపాల ప్రదర్శనతోపాటు పెహల్గాం ఘటన నేపథ్యంలో భారత సైన్యం ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ 'ఏక్తా యాత్ర' కొనసాగనుండటం విశేషం. హిందువులను ఏకం చేసేందుకు ఆనాడు గణేష్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన బాల గంగాధర తిలక్ స్పూర్తితో బండి సంజయ్ కుమార్ కరీంనగర్ వేదికగా గత 15 ఏళ్లుగా ప్రతి ఏటా హనుమాన్ జయంతి నాడు 'హిందూ ఏక్తా యాత్ర' నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా గత ఏడాది హిందూ యాత్ర నిర్వహించలేదు. రెండేళ్ల అనంతరం నిర్వహిస్తున్న ఏక్తా యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే దాదాపు 50 వేల మంది ఈ యాత్రలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఇతర జిల్లాల నుండి సైతం బండి సంజయ్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు ఈ యాత్రలో పాల్గొనే అవకాశాలున్నాయి. రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల్లోని హిందువులను ఏకం చేయడంతోపాటు హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే వారంతా ఈ యాత్రలో పాల్గొంటున్నారు.




ఈసారి ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ కుల సంఘాలు, ప్రవృత్తి సంఘాలు, కార్మిక, ధార్మిక సంఘాల నాయకులు సైతం ఏక్తా యాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల నిర్వహించిన 'హిందూ ఏక్తా యాత్ర' పోస్టర్ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులంతా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈసారి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్, ప్రముఖ సంఘసేవకులు, వక్త అప్పాల ప్రసాద్ జీ ఏక్తా యాత్రలో పాల్గొని ప్రసంగిస్తారు. వాస్తవానికి బండి సంజయ్ ఏక్తా యాత్ర ప్రాముఖ్యాన్ని తగ్గించేందుకు అనేక మంది ఏక్తా యాత్రలు నిర్వహించారు. అయితే అంతగా సఫలం కాలేదు. బండి సంజయ్ హిందూ ఏక్తా యాత్ర కు భారీ ఎత్తున ప్రజలు తరలివస్తుండటం, కరీంనగర్ ప్రజలంతా ఈ యాత్రను తిలకించేందుకు ఎదురు చూడటం ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో హిందూ ఏక్తా యాత్ర చాంపియన్ గా బండి సంజయ్ అవతరించారు. ఈసారి కనీవినీ ఎరగని రీతిలో "హిందూ ఏక్తా యాత్ర" ను జయప్రదం చేయాలని బండి సంజయ్ నిర్ణయించారు. హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్రకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్



**కరీంనగర్ క్రైం,మే 21,ప్రజాజ్యోతి:** కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని బుధవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును,బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ,ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని,లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత,ఎస్సై అనూష తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీవన్‌లో క్వార్టర్ కౌన్సిలింగ్

**గోదావరిఖని , మే 21 (ప్రజాజ్యోతి)**



సింగరేణి ఆర్జీవన్ లో క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. బుధవారం గోదావరిఖని ఆర్ సిఓఏ క్లబ్ లో రామగుండం 1,2,3 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు నాన్ ఆప్టేడ్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆర్జీవన్ ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్ హాజరై కౌన్సిలింగ్ ప్రారంభించారు. డి,టి-2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించగా అర్హత,గ్రేడ్,పదవి ఆధారంగా క్వార్టర్ అలాట్ చేశారు. మెత్తం 239 క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించగా,కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎఐటియుసి వైస్ ప్రసిడెంట్ మహేష్,సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్,హనుమంత రావు,సంక్షేమ అధికారులు రవీందర్,ఇక్బాల్ షరీఫ్,గణేష్,సీనియర్ అసిస్టెంట్ లు శ్రీనివాస్,అన్వేష్ పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు అలవాటైతే జీవితాలు నాశనం

**పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి.**

**జమ్మికుంట ఎస్సై శేఖర్ రెడ్డి...**

**జమ్మికుంట, మే 21 (ప్రజాజ్యోతి) :**



యువత, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జమ్మికుంట ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణలోని పద్మశాలి భవన్ లో డ్రగ్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడు అలవాట్లకు లోనై తమ భావి భారత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు చోటు చేసుకుంటే మదలించి సక్రమమైన మార్గంలో పెట్టాలని ఎస్సై సూచించారు. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని వారు ఏం చేస్తున్నారు ఎలా ఉంటున్నారు అనే కోణంలో తల్లిదండ్రులు ఆలోచించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట,మే22( ప్రజాజ్యోతి):**

మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణ నియమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరీ రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి, దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యక్క, ముద్దమల్ల రవి, మండ అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిందూ ఏక్తా యాత్రకు పటిష్టమైన బందోబస్తు

**పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం,మే 21 ,ప్రజాజ్యోతి:**
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పట్టణంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర శోభా యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు,ఈ సందర్భంగా రూట్ మ్యాప్ పరిశీలించి సిపి మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని ఆదేశించారు.శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ స్వామి,ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్,సృజన్ రెడ్డి,ఖరీముల్లా ఖాన్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి రామన్నను కలిసిన సెస్ వైస్ చైర్మన్

**కొనరావుపేట: మే.21.(ప్రజాజ్యోతి)**



ఈరోజు హైదరాబాదులో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ను సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితులు మరియు అభివృద్ధి కొరకు చర్చించారు అతని వెంట ముస్తాబాద్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి వీర్నపల్లి డైరెక్టర్ ముడుగుల మల్లేశం సిరిసిల్ల పట్టణ డైరెక్టర్ దిడ్డి శ్రీనివాస్ లు ఉన్నారు

## జీలుగ విత్తనాల పంపిణీ

**కోనరావుపేట:మే.21(ప్రజా జ్యోతి)**




మండలం లోని మర్తన్నపేట గ్రామంలో వ్యవసాయ శాఖ సహకా రంతో విశ్వదర్శిని గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వరలక్ష్మీ బుధవారం రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని (వట్టి మల్ల) గొల్లపల్లిలో శ్రీకృష్ణ గ్రామ సంఘం ఆధ్వర్యంలో కూడా జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావలసిన రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, ఏ ఎం సి డైరెక్టర్ గొట్టిపర్తి లత, ఏపీఎం రాకేష్, సీసీ రవి,వంశీకృష్ణ, రామచంద్రం ,శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనాలి

**ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం కాబోతుంది**

**బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



**కరీంనగర్ బ్యూరో, మే 21, (ప్రజాజ్యోతి)**
ప్రతి ఏడాది కరినగర్ నడిబొడ్డున నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర ఈసారి మరో శకానికి నాంది పలికేలా ఉండాలంటే హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు గడప గడప నుండి లక్షలాదిగా తరలివచ్చి ఈ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసి "పహల్గాం మృతులకు అంకితం" చేసే విధంగా ఉండాలంటే ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ హిందూ ఏక్తా యాత్ర తేదీ 22 మే 2025 గురువారం రోజున సాయంత్రం 4:00 గంటలకు కరినగర్ లోని వైశ్యభవన్ నుండి ప్రారంభమవుతుందని, ఈ యాత్రకు ముఖ్య అతిథిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, అఖిల భారత సాంస్కృతిక కళా ప్రముఖ్ శ్రీ అప్పాల ప్రసాద్ జీ పాల్గొంటున్నారని, ఈ యాత్ర వైశ్యభవన్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టాండ్, సిపి ఆఫీస్, కలెక్టర్ క్యాంపు ఆఫీస్, మదీన కాంప్లెక్స్ నుండి తిరిగి మళ్లీ వైశ్యభవన్ కు చేరుకుంటుందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా కాకుండా లక్షలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని, ఈ యాత్ర విజయవంతంతో దేశంలో ఉంటూ, దేశానికి వ్యతిరేకంగా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద దేశాలకు వంతపాడుతున్న అర్బన్ నక్సల్స్ అనే దేశద్రోహులకు గుణపాఠం చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగాలంటే ప్రతి హిందువు ప్రతి గడప గడప నుండి తరలిరావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం చేసేలా, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండబోతోందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుండా పాల్గొని యాత్రను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి కోరుతూ పిలుపునిచ్చారు.

# ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభాలను తొలగించండి

**కోనరావుపేట:మే.21(ప్రజాజ్యోతి)**
ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ .ట్రాన్స్ఫార్మర్ స్తంభాలను తొలగించాలని కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ప్యాట సంజీవ్ అనే రైతు కోరారు. గత 30 ఏళ్ల క్రితం తన పొలంలో ఇనుప స్తంభాలతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారని, అయితే ట్రాన్స్ఫార్మర్ కు దారి లేకపోవడంతో నాలుగేళ్ల క్రితం విద్యుత్ శాఖ అధికారులు వేరే చోటికి తరలించారు. కానీ విద్యుత్ తీగలను, స్తంభాలను అలాగే ఉంచారు. దీంతో పొలం పనులు చేస్తున్న క్రమంలో తనకు పలుమార్లు విద్యుత్ షాక్కు గురయ్యాననీ, ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించాలని సెస్ ఏఈ , సిబ్బందికి విన్నవించిన పట్టించుకోవడంలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతు వాపోయాడు. ప్రాణాలు పోతే గాని సెస్ అధికారులు పట్టించుకునేలా లేరని ఆవేదన వ్యక్తం



చేస్తున్నాడు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇనుప స్తంభాలను వెంటనే తొలగించాలని కోరాడు

## క్యూఆర్ కోడ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు

# రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ఆరవ స్థానం

- మొదటి పది స్థానాలో జిల్లాకు రెండు స్థానాలు
- రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు.
- ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**జగిత్యాల,మే 21, (ప్రజాజ్యోతి)**
ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్ను రూపొందించారు. క్యూఆర్ కోడ్ %�d% సి ఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా న%శీ%డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్(రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం),ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా లు గా ఎంపిక కావడం జరిగింది. బుధవారం రోజున హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట, మరియు సమర్ధతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

# విత్తన షాపులను తనిఖీ చేసిన రూరల్ సిఐ

**నాణ్యత లేని విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తప్పవు**

**రైతులకు బిల్లు ఇస్తేనే కొనుగోలు చేయాలి**

**జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్**



**ఇల్లందకుంట,మే21( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, బిల్లు పుస్తకాలు, విత్తనాల బ్యాగులను,లాట్ నంబర్స్, బ్యాగులపై ఉన్న స్కానర్ లోగోలని పరిశీలించారు..అనంతరం సీఐ కిషోర్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఫర్టిలైజర్ సీడ్స్ డీలర్లు లాభాలేయంగా నాణ్యతలేని నాసిరకం విత్తనాలను అమ్మి రైతులను మోసం చేయొద్దని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, ఎం ఆర్ పి ధరలకు మించి విక్రయిస్తే సీడ్ పీడీ యాక్ట్ ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ షాపుకు వచ్చి ఎవరైనా మందులు కొనే క్రమంలో తప్పనిసరిగా పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకువచ్చిన వారికి మాత్రమే పురుగుల మందులు విక్రయించాలని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పురుగుల మందులు అమ్మడం ద్వారా క్షణికావేశంలో మందు తాగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అలాంటి సందర్భంలో పురుగుల మందు అమ్మిన షాపు యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. రైతులు విత్తనాలను కొనే సందర్భంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలని బిల్లులను కూడా పంట పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని పంట దిగుబడి రాని క్రమంలో బిల్లులతో కంపెనీలను అడగవచ్చునని రైతులకు సూచించారు.. మండలంలోని విత్తనాలు అమ్మే డీలర్లు ఫర్టిలైజర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు కూడా అందిస్తామని తెలిపారు ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, ఇల్లందకుంట ట్రేని ఎస్సై దీపక్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ

**నేడు ప్రధాని మోదీ చేతులమీదుగా వర్చువల్ ప్రారంభం**

**ప్రత్యేక అతిథిగా పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**




**కరీంనగర్ బ్యూరో, మే 21,(ప్రజాజ్యోతి)** దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ నేడు 103 రైల్వే స్టేషన్లను వర్చువల్ మాధ్యమంలో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ కూడా నూతన రూపంతో ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడనున్నారు.నేడు ఉదయం 9.30 గంటలకు స్టేషన్ ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమంలో, ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంగా ప్రసారం చేయనున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" కింద దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన ప్రయాణ అనుభవం కలిగించడమే లక్ష్యంగా నిర్మించారు.

**కరీంనగర్ స్టేషన్‌లో కొత్త వసతులు**

ఆధునీకరణ అనంతరం కరీంనగర్ రైల్వే స్టేషన్ దిగ్విజయంగా రూపాంతరం చెందింది. ఇందులో భాగంగా: విశాలమైన,శుభ్రతతో కూడిన వేటింగ్ హాల్స్, ఆధునిక టికెట్ కౌంటర్లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు అత్యాధునిక సౌండ్ సిస్టమ్స్, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు,పర్యావరణ హితమైన నిర్మాణ శైలి ప్రజల అభిప్రాయం "ఇంతకుముందు ఇక్కడ సౌకర్యాలు చాలా వెనకబడ్డాయి.ఇప్పుడు స్టేషన్ పూర్తిగా మారిపోయింది. మోడర్న్ సిటీకి తగ్గట్టుగా అనిపిస్తోంది," అని ఓ ప్రయాణికుడు తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఇదే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న భారత్‌కు ప్రతిబింబంగా నిలుస్తోందని పలువురు వ్యక్తపరిచారు.కరీంనగర్ ప్రజలకు ఇది మరొక గర్వకారణమైన ఘట్టమని, రవాణా రంగంలో మెరుగైన సేవలకు ఇది నాంది పలుకుతుందని పలువురు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానిస్తున్నారు.

# 13 మంది పేకాటరాయుళ్ల అరెస్టు



**కరీంనగర్ క్రైం,మే 21 ,ప్రజాజ్యోతి:** కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకుర్తిలోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న 13 మంది పేకాటరాయుళ్లను బుధవారం కొత్తపల్లి పోలీసులు అరెస్టు చేశారు, కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రేకుర్తి లోని ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి రూ.3,65,760,14 సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకొని 13 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు, పట్టుబడిన వారిలో ముత్యాల తిరుపతి, సల్లూరి నర్సయ్య, గోనె సాగర్ రావు,తాళ్లపల్లి తిరుపతి,కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,రెక్కుల శ్రీనివాస్,నందలి అన్వేష్,వాళ్ల కిషోర్ కుమార్, వావిలాల వేణుగోపాల ప్రసాద్,కొండపాక శ్రీధర్, కొండ దేవయ్య,ముసక ఉపేందర్,బొట్టు రవీందర్ ఉన్నట్లు సీఐ తెలిపారు.

# కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబర్చి పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన చందుర్తి పోలీస్ స్టేషన్

**తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి శ్రీ జితేందర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న చందుర్తి ఎస్.ఐ అంజయ్య.**

**రాష్ట్ర స్థాయిలో మొదటి 10 స్థానాల్లో రెండవ స్థానంలో నిలిచినందుకు అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**కొనరావుపేట:మే.21(ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో ఉత్తమప్రతిభ కనబర్చి త్వరగతిన నెరపరిశోధన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించడంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా పరిధిలోని చందుర్తి పోలీస్ స్టేషన్(రెండవ స్థానం)గుర్తింపు పొందడం జరిగిందని, ఈసందర్భంగా ఈ రోజు హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కృషి చేసిన అధికారులు వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,చందుర్తి సర్కిల్ సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అంజయ్య, సిబ్బందిని అభినందిస్తూ,సంతోషం వ్యక్తం చేసీనా జిల్లా ఎస్పీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిచారు

# కాషాయమైన కొండగట్టు

**రామనామ స్మరణతో మారుమోగిన అంజన్న క్షేత్రం**

**మల్యాల (మే 21)ప్రజాజ్యోతి:** కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రం భక్తుల మాలదారుల (స్వాముల) రాకతో కాషాయ మయంగా మారింది. మంగళవారం సాయంత్రం కొండగట్టు గుట్ట పైకి చేరుకున్న మాలాదారులు బుధవారం ఉదయం నుండి క్యూలైన్లలో బారులు తీరారు. కొండగట్టు ఆలయ పరిసర ప్రాంతాలు రామనామ స్మరణతో మారుమోగుతోంది . స్వాముల మాల విరమణ మండపం, కేశఖండన, కోనేరు,ప్రసాద కౌంటర్లు భక్తులతో



కిటకిటలాడాయి. హనుమాన్ పెద్ద జయంతి రెండవ రోజు కావడంతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ, హెూమం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన ,మంత్రపుష్పం వంటి పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. రద్దీకి తగ్గట్టుగా ప్రసాదము లడ్డు పులిహోర తయారు చేస్తున్నట్లు, మొబైల్ వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా వసతి సౌకర్యాలు, ఆలయ పరిసరాల పరిశుభ్రత సానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీ కాంతారావు తెలిపారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది కలగకుండా బొజ్జ గణపయ్య ఆలయం వద్ద పార్కింగ్ స్థలాన్ని కేటాయించి వాహనాలను అక్కడే నిలువరించే ప్రయత్నం చేస్తున్నట్లు మల్యాల సీఐ నీలం రవి తెలిపారు.

## ఐటీ రంగానికి పునాది వేసిన గొప్ప నేత రాజీవ్ గాంధీ

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల మే 21 ప్రజాజ్యోతి ప్రతినిధి**

భారతదేశం ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలో జువ్వాడి భవన్ లో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 34,వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో దార్శనికతతో ఐటీ రంగంను భారతదేశానికి పరిచయం చేసిన గొప్ప మహానియులు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు ఎంబేరి నాగభూషణం ఏలేటి మహిపాల్ రెడ్డి పసుల కృష్ణ ప్రసాద్, ఏఆర్ అక్బర్, ఆడెపు మధు, కట్కమ్ చంద్రశేఖర్, గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, శ్రీరాముల అమరేందర్, మర్రిపెల్లి జనార్ధన్, రమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల ఉపాధ్యాయులకు రెండవ రోజు ఇంగ్లీష్ శిక్షణ

**కోరుట్ల మే 21 ప్రజాజ్యోతి ప్రతినిధి**




కోరుట్ల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో ఈ నెల 20 నుండి 24,వ తేదీ వరకు నిర్వహిస్తున్న కోరుట్ల మండల ఉపాధ్యాయుల ఇంగ్లీష్ శిక్షణ తరగతులలో భాగంగా 02,వ రోజు రిసోర్స్ పర్సన్ గా గంగుల రణధీర్, ఆర్పీ సిరిపురం శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఆంగ్ల భాష యొక్క స్వభావం, పరిధి, సూక్ష్మ సామర్థ్యాలు, అభ్యాస ఫలితాలు, ఆనందకరమైన బోధనాభ్యసన ప్రక్రియ, ప్రశ్నలను రూపొందించే కళ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

## గోదావరిలో జిల్లా కలెక్టర్ దంపతులు పుష్కర స్నానం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (ప్రజా జ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు బుధవారం రోజున గోదావరిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. పుష్కరాలు భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మికంగా శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు రానున్న రోజుల్లో వాహనాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా

# ప్రత్యేక అధికారుల పాలనలో పక్కదారి పట్టిన ప్రజాధనం..

**కార్యదర్శి కుటుంబ సభ్యుల పేరుతో చెక్కుల జారీ**


**4 చెక్కులతో రూ.1.89 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపణ**


**నిధుల గోల్ మాల్ పై చట్టరీత్యా విచారణ జరపాలి : ఆర్.టి.ఐ కార్యకర్త జవ్వాజి అనిల్**



**ఇల్లందకుంట, మే21( ప్రజాజ్యోతి):**

పంచాయతీల నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరవైంది. సర్పంచుల పదవీ కాలం పూర్తి కావడంతో కార్యదర్శులు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం పని చేయవలసిన ప్రభుత్వ అధికారులు పనిచేయకుండానే పనిచేసినట్లుగా గ్రామపంచాయతీ నిధులను కాజేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామపంచాయతీ నిధుల వినియోగం లో గోల్ మాల్ జరిగినట్లు ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్ ఆరోపించారు.. ఈ సందర్భంగా అనిల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల పదవీకాలం జనవరిలో పూర్తికాగా ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించగా కొంతమంది అధికారులు పంచాయతీల అభివృద్ధి కి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన ప్రజాధనాన్ని దుర్వినియోగం





చేయడానికి చేతులు కలిపి కుటుంబ సభ్యుల పేరు మీద చెయ్యాని పనులకు చేసినట్టుగా చెక్కులు రాసుకొని డ్రా చేసినట్లు ఆరోపించారు.. గతంలో సిరిసేడు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన దాసరపు అంకూస్, ప్రత్యేక పరిపాలన అధికారిగా నియమితులైన ఇల్లందకుంట ఎంపీ ఓ వెంకటేశ్వర్లు కుమ్మక్కై 4 చెక్కుల ద్వారా కార్యదర్శి కుటుంబ సభ్యుల పేరుతో 1 లక్ష 89వేల నగదు డ్రా చేసి వాటాలుగా విభజించుకొని పంచుకున్నారని అభియోగం తెలిపారు. ఈ విషయాన్ని తను సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న జిరాక్స్ కాపీలలో వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల పేరిట ఎంబీ నెం 180/47 ఏకే 47 47023 నుంచి రూ.59829 వేలు. 15వ ఫైనాన్స్ నుంచి వేర్వేరు గా రూ 58,550, రూ.71776 వేలు మొత్తం రూ. 1.89 లక్షలు కార్యదర్శి దాసరపు అంకూస్ తన కుమారుని పేరిట డ్రా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**నిధుల గోల్ మాల్ పై తక్షణమే విచారణ ం చేపట్టి నిధులు రికవరీ చేయాలి : జవ్వాజి అనిల్**



సిరిసేడు గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేయకుండానే చేసినట్లుగా ఎంబి రికార్డ్ చేసి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ వీధిలైట్లు ఇతర పనులను చేసింది కొంత అయితే బిల్లు పెట్టింది మాత్రం కొండంత అని బిల్లులను కూడా తన కుటుంబ సభ్యుల పేరు మీద రాసుకొని నిధులను కాజేసిన గతంలో పనిచేసిన కార్యదర్శి అంకుస్, ప్రత్యేక ప్రత్యేక పాలన అధికారి ఎంపీవో వెంకటేశ్వర్లు పై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి కాజేసిన నిధులను రికవరీ చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆర్టిఐ కార్యకర్త జవ్వాజి అనిల్ కోరారు.. గ్రామపంచాయతీలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని, ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎంబి రికార్డ్స్, ఆడిటే రిపోర్ట్స్, చెక్కు బుక్స్ వినియోగం ఇతర గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలన చేసి గ్రామ పంచాయతీల పనితీరు మెరుగుపరచాలని సూచించారు..

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి

**రఘునాథపల్లి, మే 21 ( ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి మండల కేంద్రంలో భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు , జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల ఓటు హక్కు కల్పించిన ఘనత ,భారతదేశ చిత్రపటాని ఐటి రంగంలో ప్రపంచ చిత్రపటంలో ఉంచిన ఘనత ,గ్రామాల అభివృద్ధికి ఎంతో ద్రోహం చేసిన రాజీవ్ గాంధీ ఆశయాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిందిగా కోరడమైనది .ఈ కార్యక్రమంలో




మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్,గాదే మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గుగులోతు కొమురెల్లి ,గొరిగి రవి ,మినుముల వెంకట్ రెడ్డి, మొహమ్మద్ ఇబ్రహీం , కొయ్యాడ ప్రభాకర్ ,మార్కెట్ డైరెక్టర్లు లు తోటకూరి రమేష్ ,ఎండి బాష్మియా ,సిద్దేశ్ ,లోనే శ్రవణ్, బీరు మధు ,గ్రామ అధ్యక్షుడు కడారి రవి, ఐల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు భక్తులతో కిటకిటలాడిన కాళేశ్వర క్షేత్రం

**పెద్ద సంఖ్యలో పుష్కర స్నానాలు ఆచరించిన భక్తులు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (ప్రజా జ్యోతి):**

ఏడవ రోజు పుష్కర స్నానాలు ఆచరించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుండే వేలాదిగా భక్తులు చేరుకున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోయింది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# చిన్నపాటి వర్షానికి నదిని తలపిస్తున్న తులసి నగర్ కాలనీ

- అస్తవ్యస్తంగా డ్రైనేజీలు
- పట్టించుకోని మునిసిపల్ అధికారులు - చిన్నపాటి వర్షానికి తలపిస్తున్న జగిత్యాల్లోని పలు వార్డులలోని రోడ్లు



**జగిత్యాల టౌన్,మే 21, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలో ఒక చిన్నపాటి వర్షానికి కాలనీలు, మెయిన్ రోడ్లు నదిలా మారిపోతున్నాయి,దీనికి కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమే అని అర్థం అవుతుంది.చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ నీరు రోడ్ల మీదకు నదిలా తలపిస్తుంది ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది నజలసంద్రాన్ని తలపిస్తోంది. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ఆయా ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి.రోడ్లన్నీ నదులవలే మారిపోయాయి. రోడ్లపై వరద నీరు భయంకరంగా ప్రవహించింది. ఇంత వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. అయితే దినదినాభివృద్ధి చెందుతున్న జగిత్యాల నగరం. చిన్నపాటి వర్షానికే రోడ్లు అన్ని నదిలా ప్రవహిస్తున్నాయి.చాలా కాలనీల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్లు జలమయం అవుతున్నాయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వానలు కురిస్తే చాలు ప్రధాన రోడ్లన్నీ జలమయమవుతున్నాయి.కాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది.గంటల పాటు ఆగకుండా వాన పడితే ఎక్కడికక్కడ వరద నీరు నిలిచి ఇండ్లలోకి చేరుతుండగా, ఇప్పుడు ఇతర సిటీల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. విస్తరిస్తున్న పట్టణాలో సరైన ప్లానింగ్ లేకపోవడం, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు సరిగ్గా పనిచేయకపోవడం, చెరువులు, కుంటలు కబ్జాలకు గురి కావడంతోపాటు అసంపూర్తిగా నాలాల ఏర్పాటు, మొక్కుబడి డ్రైనేజీ వ్యవస్థతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. వర్షపు నీరు వెళ్లడానికి వీల్లేకుండా నిర్మాణాలు చేస్తుండడం కూడా కాలనీలను వరద నీరు ముంచెత్తడానికి ఒక కారణంగా ఇంజనీర్లు చెబుతున్నారు.

**డ్రైనేజ్ వాటర్ రోడ్లపైకి రావద్దు అంటే మోర్లను సక్రమంగా నిర్మించాలి**

**తోపారపు రజినీకాంత్**

**జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్. తులసి నగర్ జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు అనటానికి ఇదే నిదర్శనం. పట్టణంలోని 25వ వార్డ్ తులసినగర్ లో ని డ్రైనేజీ నీరు రోడ్ల మీదకు వచ్చి కాలనీవాసులకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బీట్ వెనకాల నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ ఎక్కువ ప్రవాహం వల్ల ఆ నీరు కింద ఉన్న వార్డులలో చేరి చెరువులను తలపిస్తుంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నిర్మిస్తే ఆ డ్రైనేజీ లోని వాటరు ప్రవాహం తగ్గి వచ్చే నీరు రోడ్ల మీదికి రాకుండా ఉండి దీనివల్ల కాలనీవాసులకు ఎంతో మేలు జరుగుతుంది.పాత కాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటివరకు అలాగే ఉండటం మూలంగా కొత్త వాటిని నిర్మించకపోవడం వల్ల ఆ డ్రైనేజీ వాటర్ రోడ్లమీదకి వచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని నూతన డ్రైనేజీలు నిర్మించి కాలనీ వాసుల ఇక్కట్లు తొలగించాలని వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వేడుకుంటున్నారు.



# మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**

**రాయపర్తి, మే 21 ,ప్రజా జ్యోతిః**



స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను రాయపర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..భారత దేశ ఐటీ రంగానికి ఆద్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ???? వ వర్ధంతి సందర్భంగా మహనీయుడీ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించీ ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తలిపారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నా

**- యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు**

**- ప్రజా ప్రతినిధి గా నిండు నూరేళ్ళ పోరాటమే నా ధ్యేయం - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్,మే 21, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీభవన్ లో స్థానిక ఎమ్మెల్యే అంశం చర్చకు రావడం తో చట్ట సభలకు ఎంపికయ్యే అభ్యర్థులు ఏ పార్టీ వారు అనేది స్పీకర్ మాత్రమే చెప్పగలరు అని చెప్పాను.నేను ఏదో సహనం కోల్పోయిన.అసహనంగా మాట్లాడుతున్న అంటున్నారు.నేను ఎక్కడ సహనం కోల్పోయిన. రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న చెప్పడానికి గర్వంగా ఉంది.అవును నిజమే అత్యధిక సార్లు బీ ఫారం పొందిన. అత్యధికంగా బీ ఫారం పొందడం కాంగ్రెసు పార్టీ తో నాకు ఉన్న అనుబంధం తెలియజేస్తుంది. పార్లమెంట్ లో ఏ పరిస్థితిలో పోటీ చేయాల్సి వచ్చింది.జగిత్యాల శాసన సభ కు ఉప ఎన్నిక రావడం తో అప్పుడు కాంగ్రెస్ కు 24 సీట్లు మాత్రమే ఉండగా, రాష్ట్రం అంతా జగిత్యాల ఎన్నికల పై దృష్టి సారించింది.1 లక్ష ఓట్లు పోలితే 54 వేల ఓట్లు మెజార్టీ సాధించిన జగిత్యాల ప్రజలకు నా పై ఉన్న అభిమానం అది నేను గెలిసిన ఏ ఎన్నికల్లో అయినా జగిత్యాలలో మెజార్టీ వచ్చింది.1985 లో రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించారు.ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్నానని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు.తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న సమయంలో కేసీఆర్ పై పోటీ చేసిన.ఎం పీ ఎన్నికల్లో మత పరంగా ఓటర్లను ప్రభావితం చేశారో అందరికీ తెలుసు ఎమ్మెల్సి గా విద్యావంతుల ఏకైక ప్రతినిధిగా ఎన్నికయ్యను, స్థానిక కాంగ్రెస్ నాయకులు అకుంఠిత దీక్షతతో పార్టీ కోసం పని చేస్తున్నారు.నేను వ్యక్తిగత ప్రయోజనాలతో ఎన్నడూ అధికార పార్టీ తో అంటకాగేందుకు ప్రయత్నం చేయలేదు.ప్రజల ప్రయోజనమే నా ప్రయోజనంగా భావించాను. ఎన్నడు వేరువలే.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.అభివృద్ధి అంటే డబుల్ బెడ్రూమ్ మినహా ఏది కనపడదా.ఉమ్మడి రాష్ట్రంలో 4000 ఇళ్ల నిర్మాణాలు హైదరాబాద్ మినహా ఎక్కడ చేపట్టలేదు.నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని నూకపెల్లి లో భూసేకరణ చేసి 4000 ఇళ్లు మంజూరు చేసిన.పురోగతి లో ఉన్న ఇల్లు పూర్తి చేస్తే పూర్తి అయ్యేవి.ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ కి ఎక్కడ పేరు వస్తాధో అని డబుల్ బెడ్రూమ్ తెర పైకి తీసుకు వచ్చారు.ఇందిరమ్మ ఇళ్లు కొన్ని కూల్చివేసి. డబుల్ బెడ్రూమ్ నిర్మాణం చేపట్టారు.కవిత జగిత్యాల లో మా ఎమ్మెల్యే సంజయన్న అని అన్నది నిజమా అబద్దమా.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణాలను తెర పైకి తీసుకు వచ్చింది జీవన్ రెడ్డి.అభివృద్ధి రెండు రకాలు సాధారణంగా చేసే అభివృద్ధి.జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు సాధారణం.జిల్లాకో మిషన్ కాకతీయ అనేది ఒక పాలసీ.కూకట్పల్లి తర్వాత బయట ఏర్పాటు చేసిన కలశాల జే ఎన్ టి యూ, అగ్రికల్చర్ కలశాల స్థలాన్ని సేకరించానని నేను అన్నారు. వీ ఆర్ కే నుండి బీటీ రోడ్డు వేసిన యావర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గించేందుకు బై పాస్ రోడ్డు వేసిన.యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారు.టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చారు.అందరినీ ఒప్పించి, మెప్పించి యావర రోడ్డు వెడల్పు చేసిన.ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతావా.నా రాజకీయ జీవితం నల్లేరు నడక కాదు.మీ అంత అదృష్ట వంతుడిని కాదు.పోరాట స్పూర్తితో ప్రజా జీవితంలో కొనసాగుతున్న.కాంగ్రెస్ మాదే ఉన్న పార్టీలు అన్ని నీవే జనతా పార్టీ,ఎక్కడ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీది.కవిత సంజయ్ ను గెలిపించేందుకు కాలుకు బలుపా కట్టుకుని గెలిపించింది.అంతర్ గాం లో ఎంత మెజార్టీ తీసుకు వచ్చినవి చెప్పాలి.ప్రజలు ఎవరికి బాధ్యత అప్పగిస్తే అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేత కదా.వ్యక్తి గత ప్రయోజనాలే అభివృద్ధి అంటే దానికి ఎవరు జవాబు చెప్పలేరు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ ఇందిరా, రాజీవ్ గాంధీ స్పూర్తి తో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నాం.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చట్టంలో మానసికంగా గురి చేస్తే రాజీనామా చేస్తే చట్టంలో లోపాన్ని ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందాల్సిన అధికారం ఉన్నత వర్గాలకు కట్టబెట్టింది ఎవరు.జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి, మండల పరిషత్ పదవి హక్కులను కాలరాసి మాట్లాడితే ఎలా.రాజకీయంగా అత్యధికంగా బీ ఫారం తీసుకోవడం ఎంత అనుబంధం ఉంటే వస్తుంది.14 సార్లు పోటీ చేసిన అత్యధికంగా గెలిసింది నేను ఓడింది నేను నర్సింగ్ పూర్ లో గత ప్రభుత్వంలో 100 ఎకరాలు అన్యాక్రతం అయితే ఉలుకు లేదు పలుకు లేదు.నేను ప్రభుత్వ భూమిని కాపాడిన.ప్రజా జీవితం ఒక పోరాటం గా భావిస్తా.ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ మొత్తం స్థానిక ఎన్నికలు గెలవలేదు.మన దగ్గర రత్నాకర్ రావు దగ్గర మొత్తం మనం గెలిసినం ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రోజు త్రాగు నీరు సరఫరా చేసినం.ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు వెడల్పు చేసినావు.వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాళ్లల్ల కట్టే పెట్టీ,అభివృద్ధి కోసం అంటే ఎలా అని నిలదీశారు.